RNI. No. TELTEL /2022/ 89348




మన వార్తలు.. మన సమాచారం.. మన విశేషాల మాగాణ.. మన..

# తెలంగాణ అవతరణ

ఆత్మ గౌరవ అక్షర సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 4 సంచిక : 101 | పెద్దపల్లి | ఎడిటర్ : పి. రామకృష్ణ | శనివారం, ఏప్రిల్,4, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

## మరో మూడు రోజులు పార్లమెంట్..!

**16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం**

**మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లులపై చర్చ**



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యక లాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16నఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయం లో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికిపెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహి ంచింది.కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమ వుతుం ది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షా ల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనా లకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవు తోంది.

లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నా యని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## ఏడేళ్ల తర్వాత ఇండియాకు ఇరాన్ చమురు..

**ఏడేళ్ల తర్వాత భారత్‌కు వస్తున్న ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు దారి మళ్లింపు**

**గుజరాత్‌లోని వాడినార్‌కు బదులుగా చైనా వైపు మారిన నౌక మార్గం**

**చెల్లింపుల్లో తలెత్తిన సమస్యలే కారణమని నిపుణుల అంచనా**

**అమెరికా ఆంక్షల సడలింపు నేపథ్యంలో చమురు కొనుగోలుకు భారత్ ప్రయత్నం**



**వాడినార్,ఏప్రిల్,3:** దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఇరాన్ నుంచి ముడిచమురుతో భారత్‌కు వస్తున్న ఓ ట్యాంకర్, చివరి నిమిషంలో తన గమ్యాన్ని చైనాకు మార్చుకుంది. చెల్లింపులకు సంబంధించిన స మస్యల కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షన్' అనే నౌక.. ఇరాన్ ముడి చమురుతో గుజరాత్‌లోని వాడినార్ ఓడరేవుకు రావాల్సి ఉంది. అయితే, ప్రయాణ మధ్యంలో తన మార్గాన్ని మార్చుకు ని, ప్రస్తుతం చైనాలోని డాంగింగ్ రేవుకు వెళుతున్నట్లు షిప్-ట్రాకింగ్ సంస్థ కెప్లర్ వెల్లడించింది. ఈనెల 4నాటికి ఈనౌక వాడినార్‌కు చేరు కోవాల్సి ఉండగా ఈ మార్పు జరిగింది. చెల్లింపుల విషయంలో నిబం ధనలు కఠినతరం కావడమే ఇందుకు ప్రధాన కారణమని కెప్లర్ విశ్లేషకుడు సుమిత్ రిటోలియా అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరిగా 30-60 రోజుల క్రెడిట్ కాకుండా, ఇప్పుడు వెంటనే డబ్బు చెల్లించాలని అమ్మకందారులు కోరుతున్నట్లు సమాచారం.

ఈ నౌకలోసుమారు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉన్నట్లు అంచనా. ఇరాన్‌పై అమెరికా ఇటీవల ఆంక్షలను తాత్కాలికంగా సడలించడంతో భారతరిఫైనరీలు అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాయి. ఈ నేపథ్యంలోనే 'పింగ్‌షన్' నౌక భారత్‌కు బయలుదేరింది. ఒకప్పుడు భారత్,ఇరాన్ నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసు కునేది. అయితే, 2019మే నుంచి అమెరికా ఆంక్షల కారణంగా దిగు మతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు మళ్లీ మొదలవుతాయ నుకున్న ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది.

## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

**ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం**

**చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ**

**ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్**




**హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వా ములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీ సీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడా రు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అ నేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మాతొలి ప్రాధాన్యం అని రేవంత్‌రె డ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలం గాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉ ంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది..

టెక్స్‌టైల్ మన డీఎన్ఏలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూ లల నుండి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్‌వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్2047'విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రా జధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు.

## టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడిదారులకు పూర్తి సహకారం: సీఎం

**తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచమంతా ధరించేలా చేస్తామన్న రేవంత్**

**సినిమా పరిశ్రమ అవసరాలను స్థానికంగా తీర్చేలా ప్రోత్సాహం- నాణ్యమైన పత్తి, మానవ వనరులు రాష్టానికి ప్రధాన బలమని వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్,3:** 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమ తులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

"మీకు విజన్‌ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్నిమార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అనిఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్అందుబాటులో ఉందని వివరించారు. హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడ క్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియో లు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు,ముఖ్యంగా మహిళలకు నై పుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## రెండు అఫిడవిట్‌లలో వేర్వేరు వివరాలు ఇచ్చిన నటుడు విజయ్!

**తిరుచ్చి,ఏప్రిల్,3:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నా రు. ఆయన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన రెండుచోట్ల దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్‌లలో తేడాలు ఉ న్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం న్యాయపరిశీలకు దారి తీసే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నా యి. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ స్థానాల కోసం రూపొందించిన అఫిడవిట్‌లలో పెండింగ్ క్రిమినల్ కేసులు, ఎన్నికల బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాల్లో తేడాలు ఉన్నట్లు తెలుస్తోంది

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

**నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి**

**బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్**



హైదరాబాద్,ఏప్రిల్3 : ,ఏప్రిల్3 :తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మా త్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపా రు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మో పుతోందన్నారు. సర్వీస్‌ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం 3 నుంచి 100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అను మానాస్పదమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించిన ప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుం దనే వఅనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తివివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## లంబాడీల భూములు లాక్కొని జైల్లో పెట్టారు: హరీశ్ రావు

**గిరిజన రిజర్వేషన్లను పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్న హరీశ్**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్టీలకు మోసం జరుగుతోందని మండిపాటు**

**రాష్ట్ర సమస్యలను రేవంత్ గాలికి వదిలేశారని విమర్శ...**



నారాయణపేట,: నారాయణపేట జిల్లా బావోజీ జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి,సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ ంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. గిరిజనుల సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషినివివరిస్తూ, ప్రస్తుత పాలనలో గిరిజనులకు అన్యాయం జరుగు తోందంటూ మండిపడ్డారు. గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనని, తండాలను గ్రామ పంచా యతీలుగా మార్చి గిరిజనులకు స్వపరిపాలన అందించారని కొనియా డారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్టీలకోసం బడ్జెట్‌లో రూ. 2,730 కోట్లు కేటాయించి, కేవలం రూ.50 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం గిరిజనులను వంచించడమేనని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో లంబాడీల భూములను బలవంతంగా లాక్కుని వారిని జైల్లో పెట్టారని హరీశ్ ఆరోపించారు. ే ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్యాకేజీ-3 పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్పీసీ 60 శాతం, ఎల్ఎన్జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్పీజీ, 50% ఎల్ఎన్జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్కు వస్తున్నాయి.మోదీ అధికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్టాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్గ్రౌండ్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా, ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు.పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చిన ఈ సూచన, రాబోయే రోజుల్లో ఇంధన కొరత ఏర్పడే అవకాశం ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. అటు ప్రభుత్వం సబ్సిడీల భారాన్ని తగ్గించుకోవాలని చూస్తుంటే, ఇటు సామాన్యుడు మాత్రం ధరల సెగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు..

# నాలాలను కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోం

## - జెసిబి లతో నేలమట్టం చేస్తాం - రామగుండం మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక - ఐబి కాలనీలో కట్టడం కూల్చివేత

తెలంగాణ అవతరణ, గోదావరిఖని, ఏప్రిల్ 03: నాలా లు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తే ఊరుకునేది లేదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. హెచ్చరించడమే కాకుండా 35 వ డివిజన్ వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐ బి కాలనీ లో పర్యటించిన ఆయన ప్రదాన కాలువ కల్వర్ట్ ప్రక్కన అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని జె సి బి యంత్రం తో కూల్చివేయించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలలో పూడిక తీత కార్యక్రమం నిరంతరంగా కొనసాగడానికి బఫర్ జోన్ అవసరమని అన్నారు. బఫర్ జోన్ ఆక్రమించి కట్టుకుంటే కూల్చివేయక తప్పదని అన్నారు. బఫర్ జోన్ లో సానిటేషన్ ట్రాక్టర్ వెళ్ళడానికి వీలుగా సి సి రోడ్డు కూడా నిర్మిస్తామని అన్నారు. గతంలో కాలువల్లో పూడిక తీత అంటే లక్షల రూపాయలు వెచ్చించి టెండర్ పిలిచి తూతూ మంత్రంగా పనులు చేసేవారని ప్రస్తుతం నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా మున్సిపల్ యంత్రాలతో , మున్సిపల్ సిబ్బందితోనే పని చేయిస్తున్నామని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా మునిసిపల్ వాహనానికి ఇవ్వాలని చేతులు జోడించి వేడుకుంటున్నానని అన్నారు. కాలువల్లో చెత్త వేయడం వలన పరిశుభ్రం చేయడానికి డబ్బు వృధా కావడంతో పాటు మురుగు నీరు సాఫీ గా పర్వహించకుండా నిలిచిపోయి దుర్వాసన , దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జంగపెల్లి రమాదేవి శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కంకణాల మౌనిక రాజు , వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి, ధూళి కట్ట సతీష్ పలువురు నాయకులు వేగోలపు శ్రీనివాస్ , పీచర శ్రీనివాస రావు , కాలనీ వాసులు శ్రమదానం చేశారు. పారిశుధ్య సిబ్బందితో కలిసి కాలువ ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు , తుప్పలను తొలగించే పనిలో పాలు పంచుకున్నారు. నగర పాలక సంస్థ అధికారులు కూడా చేయి కలిపారు దీంతో ఐ బి కాలనీ కల్వర్ట్ కు ఇరువైపులా పొదలు తొలగి పోయి శుభ్ర పడడంతో పాటు పారిశుధ్య సిబ్బంది , యంత్రాలు కాలువ లో సులువుగా పూడిక తొలగించడానికి అనుకూలంగా మార్గం ఏర్పడింది. శ్రమ దానంలో పంచుకున్న అందరినీ మేయర్ అభినందించారు. ఐ బి కాలనీ ప్రవేశంలో మూలన పేరుకుపోయిన శిధిలాలు చెత్త ను తొలగించారు. నీటి సరఫరా వాల్వ్ కోసం తవ్విన గుంత లపై ప్రమాదాలు జరగకుండా మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుటనే చెత్త ఉండడం గమనించి శుభ్రం చేయడానికి చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్



పోలీస్ అధికారులకు సూచించారు. కాలనీ ప్రవేశం లోనే మూల మలుపు వద్ద వృధా గా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల రోడ్డులో చైన్ జె సి బి యంత్రంతో పూడిక తీయడంతో మురుగు నీరు సాఫీగా ప్రవహిస్తున్నది. పూర్తి స్థాయిలో పని పూర్తయ్యేంతవరకు కొనసాగించాలని మేయర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు డి .ఇ.షాభాజ్, ఎ ఇ మీర్, టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, టి పి బి ఓ శ్రావణ్, ఎలెక్ట్రికల్ ఎ ఇ రాంజీ, సానిటరి ఇన్స్పెక్టర్ నాగ భూషణం, జవాన్ బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండము-1 నందు సూపర్ స్పెషాలిటి

(తెలంగాణ ఉత్తరన ప్రతినిధి గోదావరిఖని) సింగరేణి ముఖ్య వైద్యాధికారి గారి సూచనల మేరకు, తేది:05.04.2026 ఆదివారము ఏరియా హాస్పిటల్, రామగుండము-1 నందు సూపర్ స్పెషాలిటి మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నది. నిఖిల్ హాస్పిటల్ హాస్పిటల్ హైదరాబాద్ నుండి కార్డియాలజీ, న్యూరాలజీ విభాగాలకి సంబంధించిన సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంపునకు రావడం జరుగుచున్నది. ఆలాగే ఇదే వైద్య శిభిరం నందు డెక్కన్ హాస్పిటల్ హైదరాబాద్ నుండి న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రోలజీ, గాస్ట్రోలజీ, విభాగాలకి సంబంధించిన సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంపునకు రావడం జరుగుచున్నది. సూపర్ స్పెషాలిటీ క్యాంపు నందు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఏరియా హాస్పిటల్ రామగుండం నందు శనివారం సాయంత్రంలోగా తమ హాస్పటల్ బుక్ తో రిజిస్ట్రేషన్ చెసుకొనగలరు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారు మాత్రమే సూపర్ స్పెషాలిటి క్యాంపు నందు అనుమతించబడతారు. కావున తేది: తేది:05.04.2026 ఆదివారము రోజున ఏరియా హాస్పిటల్, రామగుండము నందు జరుగనున్న సూపర్ స్పెషాలిటి వైద్య శిభిరంలో పాల్గోని ఇట్టి అవకాశం సద్వినియోగించుకొనగలరని తెలియజేయనైనది. రామగుండం ఏరియా.1,2,3 మరియుఇాాా ఏరియాలలో పనిచేయుచున్న అధికారులు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, CPRMS-E & CPRMS-NE కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి భార్య/భర్తలు అన్ని గనులు, ఓసిపిలు మరియు వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయు అధికారులు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు.

# మంత్రివర్గ మార్పులపై ఊహాగానాలు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీ కరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంలో భారీ మార్పులు చేపట్టబోతున్నారనే ఊహాగా నాలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడానికి, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టేందుకు సీఎం సిద్ధమవుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయిముఖ్యమ ంత్రి చంద్రబాబు తన పాలనలో ఎప్పుడూ క్రమశిక్షణకు, పనితీరుకు పెద్దపీట వేస్తారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరుపై ఆయన సంతృప్తిగా లేరని, అందుకే సుమారు 10 మంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారిని పదవుల నుండి తొలగించడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.ప్రధానంగా మంత్రుల పనితీరును అంచనా వేయడానికి కొన్ని కీలక ప్రమాణాలను ఆయన ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. ముఖ్యంగా మంత్రులు తమకు కేటాయించిన శాఖలపై ఎంతవరకు అవగాహన కలిగి ఉన్నారు? ఎంతమేరకు పట్టు సాధించారని బేరీజు వేస్తున్నారు. పాలనలో అధికారులతో కలిసి ఎలా పని చేస్తున్నారు? ఎన్ని సమీక్షా సమావేశాలు నిర్వహించారు? కేంద్ర ప్రభుత్వం నుండి తమ శాఖలకు రావాల్సిన నిధులను రాబట్టడంలో ఎంతవరకు సఫలీకృతులయ్యారు? ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ఏ మేరకు కృషి చేశారు? ఎన్ని ప్రెస్ మీట్స్ నిర్వహించి ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొట్టారు? .. లాంటి అంశాలపై చంద్రబాబు నివేదికలు రెడీ చేస్తున్నట్టు తెలుస్తోంది.ప్రతి మంత్రికీ ఒక ప్రోగ్రెస్ కార్డ్ సిద్ధమవుతోంది. ఈ నివేదికలు కేవలం పైపైన పరిశీలనతో కాకుండా, ప్రతి నిమిషం వారి పనితీరును పర్యవేక్షించి తయారు చేస్తున్నారు. ఈ రిపోర్టుల ఆధారంగానే ఎవరిని కొనసాగించాలి, ఎవరికి ఉద్వాసన పలకాలి అనే విషయంలో సీఎం ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ఈ పరిణామం ప్రస్తుతం ఉన్న చాలా మంది మంత్రులకు నిద్ర లేకుండా చేస్తోంది.ఈసారి జరగబోయే మార్పుల్లో లోకేశ్ టీంకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని, లోకేష్కు అండగా ఉండేలా ఉత్సాహవంతులైన నాయకులకు, యువకులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే వారికే ఈసారి పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం.ఈ మంత్రివర్గ మార్పులు కేవలం పరిపాలన కోసమే కాకుండా, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఉంటాయని తెలుస్తోంది. ఎన్నికలకు వెళ్లే ముందు బలమైన టీమ్ను సిద్ధం చేసుకోవడం చంద్రబాబు వ్యూహం. ఉగాది పండుగ నాటికి లేదా మరో రెండు మూడు నెలల్లో ఈ మార్పులు ఉండవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా కేబినెట్ మార్పులు, చేర్పులకు సంబంధించి ఎలాంటి సమాచారమూ లేదు.మొత్తానికి ఏపీ క్యాబినెట్లో రాబోయే మార్పులు కేవలం వ్యక్తుల మార్పు మాత్రమే కాదు, అది ప్రభుత్వ పనితీరులో వేగాన్ని పెంచే ప్రయత్నం. 10 మంది మంత్రుల శాఖల మార్పు, కొత్త రక్తానికి అవకాశం ఇవ్వడం ద్వారా పాలనలో కొత్త ఉత్తేజాన్ని తీసుకురావాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రోగ్రెస్ కార్డ్ రాజకీయాల్లో ఎవరి భవిష్యత్తును నిర్ణయిస్తుందో వేచి చూడాలి.

# నల్ల టమాటాలు.. ఎంతో మేలు



టమాటాలు అనగానే.. ఎర్రగా బుర్రగా కనిపిస్తాయి. కానీ, ఇప్పుడు నలుపు, ముదురు ఊదా రంగుల్లోని 'బ్లాక్ చెర్రీ టమాటాలు' మార్కెట్లోకి వస్తున్నాయి. చూసేందుకే కాదు.. రుచితోపాటు ఆరోగ్యప్రయోజనాల్లోనూ ఇవి ఎంతో ప్రత్యేకమని నిపుణులు చెబుతున్నారు. ఈ నల్లటి టమాటాల్లో దాగి ఉన్న 'సూపర్ పవర్స్'ను వివరిస్తున్నారు. బ్లాక్ చెర్రీ టమాటాల్లో 'ఆంతోసైనిన్స్' అనే యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటివల్లే వాటికి ఆ ముదురు రంగు వస్తుంది. ఈ ఆంతోసైనిన్స్.. గుండె ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఎంతో సాయపడతాయి. శరీరంలోని కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. వృద్ధాప్య ఛాయలనూ తగ్గిస్తాయి. వీటిలోని విటమిన్ ఎ, బీటా కెరోటిన్.. కంటి చూపును మెరుగుపరుస్తాయి. రేచీకటి వంటి సమస్యలు రాకుండా చూస్తాయి. అందుకే, డిజిటల్ స్క్రీన్ల ముందు ఎక్కువ సమయం గడిపే నేటితరానికి ఈ టమాటాలు ఒక వరమనే చెప్పాలి.

ఇందులో అధిక మొత్తంలో లభించే లైకోపీన్, పొటాషియం.. గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇక ఇందులోని పొటాషియం.. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. నల్ల టమాటాల్లోని విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గాయాలు త్వరగా మానేలా చేస్తుంది. బ్లాక్ చెర్రీ టమాటాల్లో పీచు పదార్థం ఎక్కువ. కాబట్టి, జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకంతో బాధపడేవారికి మంచి ఉపశమనం దొరుకుతుంది. ఇక ఇందులో కేలరీలు చాలా తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునేవారికి అద్భుతమైన ఆహారం అని చెప్పొచ్చు.

# గద్దర్ అవార్డ్స్ లో స్కాం...!

## రెండు కోట్లకు టెండర్... నాలుగు కోట్ల ఖర్చా...

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన గద్దర్ అవార్డుల కార్యక్రమంలో కుంభకోణం జరిగిందా.. కోట్ల రూపాయలు దారి మళ్లాయా? ఇందులో ఇష్టారాజ్యంగా వ్యవహరించారా.. ముందుగా అనుకున్న దానికంటే.. ఎక్కువ ఖర్చుపెట్టారా.. ఇందులో ఎవరి పాత్ర ఎంత.. ఇప్పుడు ఇవే విషయాలను బయటపెట్టారు గులాబీ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్. గద్దర్ అవార్డుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ఖర్చు చేసిందని శ్రవణ్ ఆరోపించారు. తెలంగాణ సంస్కృతిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. జ్యూరి సభ్యులను.. సినీ పెద్దలను అవమానించారని విమర్శించారు.. విచ్చలవిడిగా ఖర్చుపెట్టిన వ్యవహారంపై ప్రభుత్వం నోరు విప్పాలని.. ఎఫ్ డీ సీ చైర్మన్.. సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోవాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈనెల 19న హైటెక్స్ లో తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డులను అందజేత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతను విజ్ క్రాఫ్ట్ అనే ముంబైకి చెందిన కంపెనీకి అప్పగించింది. అయితే అందులో ఉన్న లెక్కలకు సంబంధించిన ఓ కాపీ బయటికి వచ్చింది. దీనిని శ్రవణ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.అవార్డుల ఫంక్షన్ లో శ్రేయ ఘోషల్ కు 1,65,00,000, దేవిశ్రీప్రసాద్ కు 60,00, 000, దేవిశ్రీప్రసాద్ టెక్ రైడర్ కు 20,00,000, నిధి అగర్వాల్కు 20,00,000,10,50,000,-6,50,000, వ్యాఖ్యాత లు సుమ, ప్రదీప్ కు 13 లక్షలు, కొరియోగ్రఫీ చేసిన వారికి 39,20, 000, కాస్ట్యూమ్స్ కు ఐదు లక్షలు.. ప్రయాణానికి.. బస, భోజనాల ఖర్చుకు 60 లక్షలు.. రెడ్ కార్పెట్ యాంకర్లకు ఏడు లక్షలు.. హెయిర్.. మేకప్ వేసిన వారికి ఐదు లక్షలు.. మొత్తం ఆర్టిస్టుల ఖర్చు నాలుగు కోట్ల 11 లక్షల 20,000 బిల్లు అయింది.. వేదిక.. లైటింగ్.. ఇతర ఖర్చులకు భారీగా వెచ్చించారని శ్రవణ్ ఆరోపిం చారు. ఇక ఇదే డాక్యుమెంట్లో టెండర్ కాస్ట్ కాలంలో రెండు కోట్ల 13 లక్షలని ఉందని.. అయితే అసలు బిల్లు మాత్రం నాలుగు కోట్ల 11 లక్షల ఇరవై వేలని.. అనుకున్న దానికంటే రెండు కోట్లు అదనంగా ఖర్చు పెట్టారని శ్రవణ్ ఆరోపించారు. ఈ అదనపు ఖర్చును ఎఫ్డిసి చైర్మన్ లేదా సినిమాటోగ్రఫీ మంత్రి భరిస్తారా అని శ్రవణ్ ప్రశ్నించారు. విజ్ క్రాఫ్ట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చిన వ్యక్తులు ఎవరని.. తెలంగాణ ప్రాంతంలో ఎటువంటి ఏజెన్సీలు లేవా.. దీనికి ఏమైనా ఓపెన్ టెండర్లు పిలిచారా.. లేదా ప్రభుత్వం తమకు కావల సిన వారికి కట్టబెట్టిందా అని.. శ్రవణ్ ప్రశ్నించారు. తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు అలానే ఉండిపో యాయని.. కానీ ఒకరోజుధూంధాం వేడుకకు నాలుగు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని శ్రవణ్ ప్రశ్నించారు.




# భవిష్యత్తును నిర్ణయించే 13 జిల్లాలు..




కోల్ కత్తా, : రత దేశం యొక్క రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్తును దేశంలోని కేవలం 13 జిల్లాల జనాభా స్వరూప స్వభావాలు నిర్ణయించబోతున్నాయి. ఈ 13 జిల్లాల జనాభా 2.80 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని, అది భారత్‌లో ఉంటుందా.. వెళ్లిపోతుందా వేరే దేశం అవుతుందా అన్నది నిర్ధారిస్తుంది. ఈ 2.80 లక్షల చదరపు కిలోమీటర్లు 7 రాష్ట్రాలతో కలిసి ఉన్నాయి. ఈ 13 జిల్లాలు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ 100 కి.మీ పొడవు. 22 కి.మీ వెడలప్పు ఉన్న ఈ కారిడార్‌కు సమీపంలో అస్సోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన 13 జిల్లాలు రాబోయే పది ఇరవై ఏళ్లలో భారత దేశంపు భాగ్యాన్ని నిర్ధారించడంతోపాటు ఇండియా మ్యాప్ ఎలా ఉంటుందో డిసైడ్ చేస్తుంది. సిలిగురి 100 కి.మీ. పొడవు, 22 కి.మీ. వెడల్పు కలిగిన చిమటాగా ఈశాన్య భారతంలోని 7 రాష్ట్రాలను దేశ మిగిలిన భాగంతో కలుపుతుంది. ఈ కారిడార్ సమీపంలో బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని 13 జిల్లాలు ఉన్నాయి, ఇవి 2.8 లక్ష చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్తును, దేశ మ్యాప్ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయి. బిహార్‌లోని

## సిలిగురి కారిడార్ కీలకం..

అరరియా, పూర్ణియా, కటిహార్, కిషన్‌గంజ్ జిల్లాలు 38?68% ముస్లిం జనాభా కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్‌కు సమీపంలో ఉన్నాయి. మొత్తం జనాభాలో బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారే ఎక్కువ. ఇక పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ కూడా ముస్లిం జనాభా కలిగిన దేశాలే. ఉత్తర బెంగాల్‌కు కీలకం, హిందూ?ముస్లిం సమతుల్యం జార్ఖండ్‌కు చెందిన పాకూరు, గోడ్డా, సాహిబ్‌గంజ్, దుమ్కా, జమతారా, దేవఘర్ గిరిజన జిల్లాలు 44 శాతం ఉన్న వీరి జనాభా ఇప్పుడు 22 శాతానికి పడిపోయింది. ఇక ముస్లిం జనాభా 7 శాతం నుంచి 24 శాతానికిపెరిగింది. ఈ జిల్లాల్లో ముస్లిం జనాభా పెరుగుదల బంగ్లాదేశ్ చొరబాటు, సంఘటనా ప్రభావాలతో ముడిపడి ఉంది.1946 ముస్లిం లీగ్ తీర్మానం ఈ జిల్లాలను బెంగాల్‌లో కలపాలని డిమాండ్ చేసింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రయత్నాలతో హిందూ బలమైన ప్రాంతాలు బెంగాల్‌లో ఉంచబడ్డాయి. 1956 వరకు ఈ ప్రాంతాల్లో విభజన ఉద్రిక్తతలు కొనసాగాయి. పాకిస్తాన్ 1940 నుంచి ఈ జిల్లాలపై కన్ను పెట్టింది.13 జిల్లాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భద్రతను, రాజకీయ శక్తిని ప్రభావితం చేస్తాయి. బీజేపీ బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిపక్ష ఆధిపత్యం పెరిగే అవకాశం. ఇటీవల బిహార్ నేత ప్రకటనలు సిలిగుడి 'నెక్'ను లక్ష్యంగా చేసుకున్నాయి. 2050 నాటికి భారత్ 170 కోట్ల జనాభాకు చేరుకుంటుంది, ఈ ప్రాంతాలు దానిలో కీలక పాత్ర పోషిస్తాయి. జనాభా అసమతుల్యత భారత్‌లో ఉత్తరదక్షిణ విభేదాలను పెంచుతోంది. ఈశాన్య భద్రతా ప్రణాళికలు, జనాభా నిర్వహణ విధానాలు తప్పనిసరి. రాబోయే జనాభా లెక్కలు ఈ ట్రెండ్‌ను స్పష్టం చేస్తాయి, దేశ ఐక్యత కాపాడటానికి చర్యలు తీసుకోవాలి.

# భారం... భారం..



న్యూఢిల్లీ, : ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తోంది. హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం, గల్ఫ్ దేశాల్లోయిని ఆయిల్ రిఫైనరీలు, ఎల్‌పీజీ కంపెనీలపై ఇరాన్ చేస్తున్న దాడులతో క్రూడ్ ఆయిల్ సరఫరా, ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 105 డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలో అన్ని దేశాలు ఆయిల్ ధరలు పెంచుతున్నాయి. మన దేశంలో గ్యాస్ ధర పెరిగింది. మరోవైపు వంటనూనెతోపాటు చాలా రకాల వస్తువులపై యుద్ధం ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇది ప్రజల జీవన ఖర్చులను మరింత భారపడేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది.రెండు వారాల్లోనే అనేక కీలక ఉత్పత్తులు, సేవల ధరలు గణనీయంగా పెరిగాయి. ఇది ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాల వల్లేనా, లేక ఇతర కారణాలా అనే చర్చకు దారితీసింది.కాంగ్రెస్ పార్టీ తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య సిలిండర్ ధర రూ.100 కుపైగా పెరిగింది. గృహ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. వంట నూనెల ధర రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగింది. పారిశ్రామిక డీజిల్ లీటర్‌కు రూ.20కిపైగా పెరిగింది. అధిక గ్రేడ్ పెట్రోల్ లీటర్‌కు రూ.2కుపైగా పెరిగింది. ఫుడ్ డెలివరీ సర్వీస్‌లు ఆర్డర్‌కు రూ.2 పెంచాయి. విమాన చార్జీలు రూ.400 నుంచి రూ.2,000 వరకు పెరిగాయి. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ సెట్‌కు రూ.30?50 వరకు పెరిగింది. కుకింగ్ అప్లయన్స్‌లు (ఇండక్షన్) ధరలు 35?45% పెరిగాయి. ఇవి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి,

**ఎందుకు పెరిగాయంటే.. :** అంతర్జాతీయ ఆయిల్ ధరలు, డాలర్ విలువ పెరగడం, రూపాయి విలువ పతనం. ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు. ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలు, సబ్సిడీలు తగ్గించడం వల్ల కూడా ప్రజలపై భారం పడుతోందని కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు, గ్లోబల్ సప్లై చైన్ సమస్యలు, ఇన్‌ఫ్లేషన్ ఒత్తిడి కూడా పాత్ర వహిస్తున్నాయి. రెండేళ్లలో ఇలాంటి ట్రెండ్ కొనసాగుతోంది.ధరల పెరుగుదలపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు, కానీ మునుపటి సందర్భాల్లో ట్యాక్స్ కట్స్, సబ్సిడీలు ప్రకటించింది. అయితే, ఇది తాత్కాలిక పరిష్కారాలేనని విమర్శకులు అంటున్నారు. ప్రజలు ఇప్పటికే కిచెన్ బడ్జెట్‌లు దెబ్బతింటున్నాయి. ధరలు నియంత్రించడానికి ప్రభుత్వం లాంగ్?టర్మ్ విధానాలు అవసరం. లేదంటే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకావం ఉంటుంది.

# ఇక పారిశ్రామిక ప్రగతి పరుగులే

హైదరాబాద్, : రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో పరిశ్రమలు , ఐటీ శాఖలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఐటీ రంగానికి నిధులను పెంచుతూ రూ. 875 కోట్లు కేటాయించగా, పరిశ్రమల శాఖకు రూ. 3,490 కోట్లు ప్రతిపాదించింది. కేవలం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే పరిమితం కాకుండా, నగరం చుట్టూ ఐటీని విస్తరించేలా 'గ్రిడ్'విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్లోబల్ హబ్ గా హైదరాబాద్: దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో20% హైదరాబాద్‌లోనే ఉండటం విశేషం. గతేడాది కొత్తగా 70 జీసీసీలు ఇక్కడ కొలువుదీరాయి. గూగుల్ వంటి టెక్ దిగ్గజం తన 'సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్'ను ఇక్కడ నెలకొల్పడం గమనార్హం.

టీ-ఫైబర్ లక్ష్యం: ఇప్పటికే 8,888 గ్రామ పంచాయతీలు, 4,800 ప్రభుత్వ సంస్థలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించిన ప్రభుత్వం, ఈ ఏడాది చివరి నాటికి ఆ సంఖ్యను 50 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఎగుమతుల జోరు: రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ. 3.13 లక్షలకోట్లకుచేరాయి. వీటి ద్వారా 9.39 లక్షలమందికి పైగాఉపాధి లభిస్తోంది. డేటాసెంటర్ ఆధునీకరణకు రూ.100కోట్లు కేటాయించారు.

పారిశ్రామిక ప్రగతి.. కొత్త హబ్‌లు: కొడంగల్ ఇండస్ట్రియల్ పార్క్: పశ్చిమ తెలంగాణలోని కొడంగల్‌ను ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు 'మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్'ను అభివృద్ధి చేయనున్నారు. రేడియల్ రోడ్-2 సమీపంలో దీనికోసం భూములను సమీకరిస్తున్నారు.

జహీరాబాద్ స్మార్ట్ సిటీ: కేంద్ర సహకారంతో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నారు.జిల్లా కారిడార్లు: హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి రూ. 146.50 కోట్లు, గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ. 241.96 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 'యూనిటీ మాల్' కోసం రూ. 173.16 కోట్లు ప్రతిపాదించారు.

ఎగుమతుల్లో రికార్డు వృద్ధి: తెలంగాణ పారిశ్రామిక ఎగుమతులు గతేడాది కంటే 39.30% అద్భుత వృద్ధి సాధించి రూ. 1,61,843 కోట్లకు చేరాయి. దేశవ్యాప్త ఎగుమతుల్లో 4.37% వాటాతో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. మన రాష్ట్రం నుంచి ప్రధానంగా అమెరికా (23.64%), యూఏఈ (11.74%) దేశాలకు ఔషధాలు, ఏరోస్పేస్, ఎలక్ట్రికల్ పరికరాలు ఎగుమతి అవుతున్నాయి.

భవిష్యత్తు లక్ష్యాలు. 2047 విజన్: డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్: హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి ఏరోస్పేస్ హబ్‌గా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం 1,500 ఎంఎస్ఎంఈల ను (ఓటఇ) ఒకే గొడుగు కిందికి తీసుకురానుంది.

లైఫ్ సైన్సెస్ పాలసీ: 2026-30 నూతన లైఫ్ సైన్సెస్ విధానాన్ని తీసుకురావడంతో పాటు, జీనోమ్ వ్యాలీని మరో 300 ఎకరాలకు విస్తరించనున్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత: 119 నియోజకవర్గాల్లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా 'ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్'లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్ శ్రీధర్ నాయక్‌పై సస్పెన్షన్ వేటుపడింది. కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా పౌతి (సక్సెషన్) నమోదు చేసినందుకు గానూ ఆయన్ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.

విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడుతూ.. కుటుంబసభ్యుల అనుమతి లేకుండా ఫౌతీ నమోదు చేశారని శ్రీధర్ నాయక్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చాయి. వాటిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. ఆరోపణలు నిజమేనని నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే శ్రీధర్ నాయక్‌పై చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 21 మీటర్లు దాటితే హై-రైజ్ భవనాలు

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో కీలక సవరణలు చేసింది. ఇకపై 21 మీటర్ల పైబడిన వాటినే హై-రైజ్ భవనాలుగా గుర్తిస్తారు. భారీ నిర్మాణాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూనే, రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తుల నిర్మాణానికి వెసులుబాటు కల్పించింది. సెట్‌బ్యాక్ నిబంధనలలో 10 శాతం సడలింపునిచ్చింది. పట్టణాల్లో వర్టికల్ గ్రోత్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది.తెలంగాణలో శరవేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, భవన నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగానికి నూతన జవజీవాలు పోస్తూ.. నిర్మాణ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జీవో 95ను విడుదల చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరుతో వెలువడిన ఈ ఉత్తర్వులు.. ముఖ్యంగా హై-రైజ్ భవనాలు, టీడీఆర్ వినియోగం, అదనపు అంతస్తుల అనుమతులపై స్పష్టమైన మార్గదర్శకాలను వెలువరించాయి.ప్రభుత్వం తాజా సవరణల ప్రకారం.. భవనాల ఎత్తు విషయంలో స్పష్టతనిచ్చింది. ఇకపై 21 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నిర్మాణాలను మాత్రమే 'హై-రైజ్' భవనాలుగా పరిగణిస్తారు. అయితే, సాంకేతిక అవసరాల కోసం నిర్మించే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, లిఫ్ట్ మెషిన్ రూములు, వాటర్ ట్యాంకులను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు. ఇది నిర్మాణదారులకు సాంకేతిక పరంగా కొంత ఉపశమనం కలిగించనుంది. బదిలీ చేయగల అభివృద్ధి హక్కులవినియోగాన్ని ప్రభుత్వం మరింత తప్పనిసరి చేసింది. 750 నుండి 2000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 18 నుండి 21 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణాలు చేపట్టాలంటే టీడీఆర్ వాడటం నిబంధనగా మార్చారు.10 అంతస్తులకు మించిన భవనాల్లో 10వ అంతస్తు పైబడిన విస్తీర్ణంపై 3 శాతం, అలాగే 20 అంతస్తులు దాటిన భవనాల్లో 20వ అంతస్తు పైబడిన ఏరియాపై 5 శాతం టీడీఆర్ లోడింగ్ ఉండాలి. నిర్మాణ అనుమతి సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలి, మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే లోపు అందజేయాల్సి ఉంటుంది. నగరాల్లో స్థల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో 'వర్టికల్ గ్రోత్'ను ప్రోత్సహించేందుకు రోడ్డు వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తులకు అనుమతినిచ్చారు.2000 చ.మీ కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 40 అడుగుల రోడ్డు ఉంటే 3 అదనపు అంతస్తులు, 60 అడుగుల రోడ్డు ఉంటే 4 అదనపు అంతస్తులు, 80 అడుగుల రోడ్డు ఉంటే 5 అదనపు అంతస్తుల వరకు నిర్మించుకోవచ్చు. భవనాల చుట్టూ వదిలే సెట్‌బ్యాక్ నిబంధనలలో టీడీఆర్ వినియోగం ద్వారా 10 శాతం వరకు సడలింపు పొందే అవకాశం కల్పించారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా భవనం చుట్టూ కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధనను మాత్రం కచ్చితంగా పాటించాలి. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్పులు జరిగినప్పుడు కన్వర్షన్ ఛార్జీలు చెల్లించి, దానికి సమానమైన టీడీఆర్‌ను సమర్పించే వెసులుబాటు కూడా కల్పించారు.

# 'ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి'


## - తెలుగు నాటక సమాజాల సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



పెన్‌పహాడ్: ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని



నాటక సమాజాల సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు కోరారు. పెన్‌పహాడ్ మండలం పొట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ సీతారామాంజనేయ స్వామి కళాకారులచే తడకమళ్ల రామచంద్రరావు రచించిన "దమయంతి స్వయంవరం" నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి, కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని కోరారు. అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకు రావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను, బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు కష్టించి ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటక సమాజాల సమైక్య జిల్లా మాజీ అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్. దమయంతి స్వయంవరం నాటక సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి, జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, నాటక పాత్రధారులు, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ రెడ్డి, బెల్లంకొండ యాదగిరి, బాసంపల్లి జగదీష్, ఏలే నారాయణ, ధనియాకుల సత్యనారాయణ, రాగి భాస్కరాచారి, దాచేపల్లి లక్ష్మి, కందిమళ్ల నాగలక్ష్మి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, రఘునాథమ్మ, గోధుమల ఈశ్వరమ్మ, చల్లా సంచాక్షరి, చెరుకు కృష్ణయ్య, చల్లా ప్రసీద, నెమ్మని సాంబయ్య, గురులింగాచారి, నరసింహాచారి పాల్గొన్నారు.



## గచ్చిబౌలి, రాయదుర్గంలలో భారీగా పెరిగిన

# ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరి నెలలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు 32 శాతం మేర పెరిగాయి. అధిక విలువ కలిగిన ఇళ్లకు అధికంగా డిమాండ్ ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. గౌచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో అధిక విలువ ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు పేర్కొంది. అత్యధికంగా ఒక్క ఫ్లాట్ రూ.8.90 కోట్లు పలికినట్లు తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో సొంతిల్లు కొనుగోలు చేయాలనుకుంటున్న వారి సంఖ్యా పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 5988 ట్రాన్సాక్షన్లు జరిగితే ఈ ఏడాది 2026 6179కి పెరిగాయి. ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపాదికన చూసుకుంటే రెండు శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది 2026, జనవరి నెలలో 4686 యూనిట్లతో పోలిస్తే ఫిబ్రవరి నెల రిజిస్ట్రేషన్లు 32 శాతం పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఇళ్ల ట్రాన్సాక్షన్లు ప్రైమరీ, సెకండరీ మార్కెట్లో జరుగుతుంటాయి. కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల్లో నేరుగా బిల్డర్ నుంచి కొనే మార్కెట్‌ను ప్రైమరీగా పరిగణిస్తారు. ఈ నివాసాలను తిరిగి అమ్మితే ఒక యజమాని నుంచి మరొక వ్యక్తి కొనుగోలు చేస్తారు. దీన్ని సెకండరీ మార్కెట్ గా గుర్తిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలతో పాటుగా సంగారెడ్డి జిల్లాలోని కొంత భాగం కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేటే పరిధిలోకి వస్తుంది. ఫిబ్రవరి నెలలో మొత్తం 28 రోజులో అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగినట్లు నివేదిక పేర్కొంది.రిజిస్ట్రేషన్ ట్రాన్సాక్షన్లలో కోటి రూపాయలు అంత కంటే ఎక్కువ విలువైన ఇళ్ల వాటా 18 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 6 శాతం పెరిగాయి. సగటు చదరపు అడుగు విలువ ఏడాది కాలంలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో 3 శాతం, రంగారెడ్డి జిల్లాలో 6 శాతం, సంగారెడ్డి జిల్లాలో 7 శాతం మేర ధరలు పెరిగాయి. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల సగటు చదరపు అడుగు రూ.4457 గా ఉంది. ఫిబ్రవరి నెలలో రూ.4139 కోట్ల విలువైన ట్రాన్సాక్షన్లు జరిగితే వాటిలో కోటి రూపాయలపై విలువ కలిగిన ఇళ్ల విలువే 48 శాతంగా ఉందిఅధిక విలువ ఉన్న నివాసలావాదేవీలు ఐటీ కేంద్రంగానే అధికంగా జరిగాయి. అత్యధికంగా 3 వేల చదరపు అడుగుల కంటే అధిక వైశాల్యం కలిగినవి ఉన్నాయి. విలువ పరంగా మొదటి నాలుగు ట్రాన్సాన్లు గమనిస్తే నార్సింగిలో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విలువ రూ.8.90 కోట్లు నమోదైంది. ఆ తర్వాత గచ్చిబౌలిలో రూ.7.93 కోట్లు, రాయదుర్గంలో రూ.6.54 కోట్లు, షేక్ పేట్‌లో రూ.6.34 కోట్లతో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ జరిగింది.

నెలల వారీగా చూసుకుంటే హైదరాబాద్ నగరంలో జనవరిలో 2025లో 5464 రిజిస్ట్రేషన్లు జరగగా 2026లో 4686 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇక ఫిబ్రవరి నెలలో 2025లో 5988 యూనిట్లు రిజిస్టర్ కాగా అది ఫిబ్రవరి నెలలో 6179గా నమోదైందివిస్తీర్ణం పరంగా చూసుకుంటే 500 చదరపు అడుగు లోపు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు 3 శాతం పెరిగాయి, 501-1000 చ.అ.లోపు ఇళ్లు 15 శాతం, 1001-2000లోపు ఇళ్లు 66 శాతం, 2001-3000 చ.అ.లోపు ఇళ్లు 13 శాతం, 3000 పైన ఇళ్లకు 3 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. జిల్లాల వారీగా చూస్తే హైదరాబాద్ నెలలో 14 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 45 శాతం, రంగారెడ్డిలో 41 శాతం ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

# సినిమా

## ఈ కుర్రాడు ఇంకో నాని అవ్వడం ఖాయం

### బ్యాండ్ మేళం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బండ్ల గణేష్ కామెంట్స్ వైరల్..



హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన లేటెస్ట్ చిత్రం 'బ్యాండ్ మేళం' విడుదలకు సిద్ధమవుతోంది. 'కోర్ట్' సినిమాలో జంటగా ఆకట్టుకున్న ఈ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దర్శకుడు సతీశ్ జవ్వాజి తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కోన వెంకట్ నిర్మించారు. శ్రీరామ నవమి సందర్భంగా మార్చి 26న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో శ్రీవిష్ణు, దర్శకులు వీవీ వినాయక్, బాబీ కొల్లి, అలాగే నిర్మాత బండ్ల గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో ముఖ్యంగా బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. హర్ష్ రోషన్ ప్రతిభపై ప్రశంసలు కురిపించిన బండ్ల గణేష్, "హర్ష్ రోషన్ నా కొడుకైతే ఎంత బాగుండేది అనిపించింది. అతడిలో మంచి టాలెంట్ ఉంది. భవిష్యత్తులో అతడు ఇంకో నానిలా ఎదగగలడు" అని అన్నారు. అలాగే సినీ పరిశ్రమలో స్టార్ హీరోల వారసులు స్టార్ అవడం చాలా అరుదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో మహేష్ బాబు, రామ్ చరణ్ ఉదాహరణలుగా చెబుతూ, వారసత్వంగా ఆస్తులు అందు తాయి కానీ సక్సెస్ మాత్రం ప్రతి ఒక్కరూ తమ ప్రతిభతోనే సాధిం చాల్సి ఉంటుందని చెప్పారు.ఇక నిర్మాత కోన వెంకట్ గురించి మాట్లాడుతూ బండ్ల గణేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇండస్ట్రీ మొత్తం ఒక వైపు ఉన్నా, కోన వెంకట్ వైపు ఉంటే విజయం సాధించొచ్చు అని వీవీ వినాయక్ చెప్పాడు. కోన వెంకట్ ఈ సినిమా కోసం తన ఆస్తులను అమ్మి మరీ 'బ్యాండ్ మేళం' తెరకెక్కించాడు" అని తెలిపారు.కోన వెంకట్ సినీ రంగానికి చేసిన సేవలను కూడా ఆయన గుర్తు చేశారు. దర్శకులు హరీష్ శంకర్, బాబీ, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ వంటి ప్రతిభావంతులకు అవకాశాలు కల్పిం చిన వ్యక్తి కోన వెంకట్‌అని కొనియాడారు. మొత్తంగా 'బ్యాండ్ మేళం' ప్రీరిలీజ్ ఈవెంట్ సందడి నడుమ, బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఇక శ్రీరామ నవమి సందర్భంగా విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు అలరిస్తుందో చూడాలి.

## జూన్‌లో మల్టీస్టారర్ షురూ



ఈ ఏడాది 'మనశంకర వరప్రసాద్‌గారు' చిత్రంతో భారీ విజయాన్ని దక్కించుకున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విజయోత్సాహంలో ఆయన తదుపరి చిత్రానికి సిద్ధమవుతున్నారు. వెంకటేష్, కల్యాణ్‌రామ్ కలిసి నటించనున్న ఈ మల్టీస్టారర్ జూన్ నెలోలో సెట్స్ మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. షైన్‌స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన హాస్యం, యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇందులో ఓ కథానాయికగా కీర్తి సురేష్‌ను ఖరారు చేశారని, మరో నాయిక కోసం చిత్రబృందం అన్వేషణలో ఉందని సమాచారం. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో నటిస్తున్నారు వెంకటేష్. చిత్రీకరణ జరుగుతున్నది. ఇది పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి మల్టీస్టారర్‌లో వెంకటేష్ జాయిన్ కానున్నారు. ఈ సినిమాను కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

## శ్రీలీలకు వరుస ఫ్లాపులు..?



టాలీవుడ్‌లో సెన్సేషనల్ డెబ్యూతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన శ్రీలీల, చాలా తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు దక్కించుకుని బిజీ హీరోయిన్‌గా మారింది. తన డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో యూత్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం కెరీర్‌లో కాస్త కఠిన దశను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది.'భగవంత్ కేసరి' వంటి కొన్ని సినిమాలు మినహా, ఆమె నటించిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఈ నేపథ్యంలో, తాజాగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై ఆమె భారీ ఆశలు పెట్టుకుంది. ఇందులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించడం కూడా సినిమాకు హైప్‌ను తీసుకువచ్చింది. అయితే, సినిమా విడుదల తర్వాత పరిస్థితి ఆశించిన విధంగా లేకపోవడం గమనార్హం. విమర్శకుల నుంచి నెగిటివ్ టాక్ రావడంతో పాటు, బాక్సాఫీస్ వద్ద కూడా సినిమా ప్రదర్శన సంతృప్తికరంగా లేకపోవడం చిత్రబృందానికి నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం ప్రేక్షకులను నిరుత్సాహానికి గురిచేసింది. పవన్ కళ్యాణ్‌తో జోడీ విషయంలో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. క్యారెక్టర్ డిజైన్ సరైన స్థాయిలో లేకపోవడం, పెర్ఫార్మెన్స్‌కు పెద్దగా స్కోప్ లేకపోవడం వంటి అంశాలు విమర్శలకు దారి తీస్తున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో వరుసగా అవకాశాలు అందుకున్న శ్రీలీల, ఇప్పుడు తన ఫామ్‌ను తిరిగి అందుకోవడానికి కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక, వరుస పరాజయాలు వచ్చినప్పటికీ, శ్రీలీల తన రెమ్యూనరేషన్ తగ్గించలేదన్న వార్తలు కూడా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. దీనితో పలువురు నిర్మాతలు ఇతర హీరోయిన్లను ఎంపిక చేసుకునే దిశగా మొగ్గు చూపుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా క్రేజీ ప్రాజెక్టులు లేకపోవడం కూడా ఆమె కెరీర్‌పై ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల్లో, శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి సారించినట్లు టాక్ వినిపిస్తోంది. కొత్త అవకాశాల కోసం హిందీ చిత్రసీమలో ప్రయత్నాలు ప్రారంభించిందని సమాచారం. టాలీవుడ్‌లో తిరిగి తన స్థానాన్ని సంపాదించుకోవడానికి ఆమె ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

## మెగా 158 షూటింగ్!






మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఆసక్తికరమైన వార్త. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మరోసారి పునరావృతం కానుంది. మెగాస్టార్ కెరీర్‌లో 158వ చిత్రంగా రానున్న ఈ సినిమా షూటింగ్ వచ్చే ఏప్రిల్ రెండో వారం నుంచి ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా సినిమాకు సంబంధించిన అధికారిక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి షెడ్యూల్‌లో చిరంజీవిపై కొన్ని సోలో ఎంట్రీ సన్నివేశాలను, ఆ వెంటనే ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించాలని దర్శకుడు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇటీవల 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో విజయాన్ని అందుకున్న చిరంజీవిని ఈ సినిమాలో పూర్తిస్థాయి మాస్ అవతార్‌లో చూపించనున్నారని తెలుస్తోంది. అయితే కేవలం మాస్ అంశాలకే పరిమితం కాకుండా కుటుంబ భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేస్తూ బాబీ ఓ ప్రత్యేకమైన కథను సిద్ధం చేశారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవిని సరికొత్తగా ప్రజెంట్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' భారీ విజయం సాధించడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, ఇండస్ట్రీలోనూ అంచనాలు రెట్టింపయ్యాయి. మాస్, ఎమోషన్ కలగలిపి రానున్న ఈ చిత్రం మెగాస్టార్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందేమో చూడాలి.

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసంఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తనపేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధిం చిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎలాట్‌ఫారమ్‌లు,స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే.

## దురంధర్-2 కు రజనీకాంత్ ప్రశంసలు



తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు 'ధురందర్ 2'ను తప్పక చూడాల్సిన

3చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద 'సూపర్‌స్టార్' మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉంది. మీ మాటలకు నా హృదయం ఉప్పొంగుతోంది' అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' చరిత్ర సృష్టిస్తోంది.

Printer, Published and Owned by AMBATI PUBLICATIONS at H.No. 8-3-214, Mallikarjun Nagar, Godavarikhani, Dist. Peddapalli. Telangana State - 505 209."
Printers : Ganesh Offset Printers, Godavarikhani. Editor: P. Ramakrishna, RNI No. TELTEL/2021/02031, email : yadavpolaveni123456@gmail.com, Mobile : 7396644411